మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...


సంపుటి : 8
సంచిక : 213
పేజీలు : 4

సోమవారం
02.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించింది: పుతిన్



**టి మీడియా, మార్చి1,ఢిల్లీ బ్యూరో :** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను రష్యా తీవ్రంగా ఖండించింది. ఖమేనీ మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు తన ప్రగాఢ సంతాప సందేశాన్ని పంపించారు. ఖమేనీ మరణం ఒక దారుణమైన హత్య అని, ఇది మానవ నైతికతకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇజ్రాయెల్ దాడి చేసిందని పుతిన్ మండిపడ్డారు.మరోవైపు, యుద్ధం కారణంగా గగనతలం మూసివేయడంతో రష్యా పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 2 లక్షల మంది రష్యన్లు ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో చిక్కుకుపోయినట్టు తెలుస్తోంది. రష్యాకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్న యూఏఈలో విమానాశ్రయాలు మూతపడటం వల్ల పర్యాటకులు, వ్యాపారవేత్తలు గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు.

# ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో..

# ఖమేనీ మృతి



## కుటుంబ సభ్యులతో సహా

## ఒక్క నిమిషంలోనే హతం



**టి మీడియా, మార్చి1,ఢిల్లీ బ్యూరో :** అణ్వస్త్ర కార్యక్రమంపై అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన పరోక్ష చర్చల్లో కీలక పురోగతి చోటుచేసుకుందంటూ ఫిబ్రవరి 27న ఒమన్ విదేశాంగ మంత్రి సయ్యిద్ బద్ర్ అల్ బుసైదీ కీలక ప్రకటన చేశారు. ఆ మరుసటి రోజే (ఫిబ్రవరి 28న) అకస్మాత్తుగా ఇరాన్ రాజధాని టెహ్రాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేశాయి. ఈ ఎటాక్స్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకుటుంబ సభ్యులతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌పై తమ తొలి దాడిలో దేశ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతో పాటు 40 మంది సీనియర్ కమాండర్లు మరణించారని ఇజ్రాయెల్ సైన్యం ఆదివారం తెలిపింది. "ఈ ఆపరేషన్ మొదటి అడుగు ఖమేనీతో సహా 40 మంది సీనియర్ కమాండర్లను పట్టపగలు ఇజ్రాయెల్ నుంచి వెయ్యి మైళ్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న రెండు వేర్వేరు ప్రదేశాలలో ఒక నిమిషంలో హతమార్చడం" అని సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ నాదవ్ షోషాని తెలిపారు.

ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా చేసిన దాడుల్లో ఇరాన్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఈ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధ్రువీకరించింది. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ఖమేనీ కూతురు, అల్లుడు, మనవరాలు మృతి చెందినట్లు ప్రకటించింది. 40 రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది.

### ఖమేనీ టార్గెట్‌తోనే దాడి

ఇజ్రాయెల్, అమెరికా కలిసి పక్కా సమాచారంతోనే ఖమేనీని హతమార్చినట్లుగా సమాచారం. శనివారం ఖమేనీ తన కార్యాలయంలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఇదే అదునుగా భావించి సంయుక్త దాడులకు దిగినట్లు అమెరికా అధికారవర్గాలు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఇదిలా ఉండగా ఖమేనీ మృతికి సంబంధించి తమ దేశ సీనియర్ అధికారులకు స్పష్టమైన సమాచారం అందిదని ఇరాన్ ప్రకటనకు ముందు ఇజ్రాయెల్ మీడియా తెలిపింది. ఆయన మృతదేహాన్ని ఇరాన్ అధికారులు శిథిలాల నుంచి స్వాధీనం

మిగతా 3లో..

## అప్రమత్తంగా ఉండాలి

- సీఎం రేవంత్



టీ మీడియా మార్చి1,హైదరాబాద్ బ్యూరో: పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితుల్లో ఇరాన్?, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. భద్రతా మార్గదర్శకాలను పాటించాలని అక్కడి తెలుగు ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలి : ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు పాటించాలని రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యవసర పరిస్థితి ఎదురైతే తప్ప తెలుగు ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని సూచించారు. తెలుగువారిని రప్పించేందుకు కేంద్రంతో రాష్ట్రం సమన్వయం చేసుకుంటుందన్న ఆయన ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని రాష్ట్రప్రజల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. అవసరమైతే కేంద్రంతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. భారత ఎంబసీలు, కాన్సులేట్‌తోనూ సంప్రదింపులు జరపాలని కోరారు. రాష్ట్రప్రజల భద్రతే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# 225 అంతర్జాతీయ విమానాలు రద్దు

### విమాన టిక్కెట్ల ధరలు పెరిగే అవకాశం

**టి మీడియా, మార్చి1,ఢిల్లీ బ్యూరో:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా భారతీయ విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఇరాన్, గల్ఫ్ ప్రాంతంలో వైమానిక హద్దులు మూసివేయడం వల్ల విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముంబయి, ఢిల్లీ విమానాశ్రయాల్లో కలిపి దాదాపు 225 అంతర్జాతీయ విమానాలు రద్దయ్యాయి. పార్కింగ్ స్థలం కొరత కారణంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విమానాలను అనుమతించకూడదని అధికారులు నిర్ణయించారు.



### విమాన టిక్కెట్ల ధరలు పెరిగే అవకాశం

ఢిల్లీలోని ఇందిరా గాంధీ విమానాశ్రయంలో 100 విమానాలు రద్దు అయ్యాయి. ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్? ఇంటర్?నేషనల్ ఎయిర్?పోర్ట్?లో 125 విమానాలు రద్దు అయ్యాయి. సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ అంచనా ప్రకారం, ఆదివారం మరో 200 అంతర్జాతీయ విమానాలు రద్దయ్యే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా విమానాలు గల్ఫ్ దేశాల మీదుగా వెళ్లకుండా దారి మళ్లిస్తున్నారు. ఈ కారణంగా ప్రయాణ సమయం పెరగుతోంది. దీని వల్ల విమాన టిక్కెట్ల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారు.

### ప్రయాణికుల ఫిర్యాదులను నమోదుకు ఎయిర్‌సేవ

అటు విమానాల రద్దు నేపథ్యంలో విమానాశ్రయాల్లోని టెర్మినల్స్ వద్ద ప్రయాణికులకు సహకారం అందించేందుకు, క్రౌడ్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు పలువురు సీనియర్ అధికారులను నియమించినట్లు విమానయాన శాఖ వివరించింది. ప్రయాణికుల ఫిర్యాదులను నమోదు చేయడానికి తాము ఏర్పాటు చేసిన డిజిటల్ ఫిర్యాదుల పరిష్కార వేదిక ఎయిర్‌సేవకు 216 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. వాటిలో ఇప్పటికే 105 ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పారు.

### విమానయాన సంస్థలతో సమన్వయం

ప్రయాణికుల భద్రత, కార్యాచరణ నిబంధనలను కచ్చితంగా పాటించేలా విమానయాన సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నట్లు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ వివరించింది. విమానాల మళ్లింపులు, రద్దు నేపథ్యంలో ప్రయాణికులకు తగిన సదుపాయాలు కల్పించాలని దేశంలోని ప్రధాన విమానాశ్రయాలకు సూచించినట్లు పేర్కొంది.

### మార్చి 2 వరకు విమానాలు రద్దు

అటు ఎయిర్ఇండియా ఎక్స్?ప్రెస్ సైతం కీలక ప్రకటన చేసింది. బహ్రైన్?, కువైట్?, ఒమన్, ఖతార్?, సౌదీ అరేబియా, యూఏఈ వెళ్లే విమానలను మార్చి 2 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఆదివారం సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఎయిర్?ఇండియా ప్రకటించింది. వీటిలో షికాగో, లండన్, టొరంటో, న్యూయార్క్, పారిస్ వంటి నగరాలు ఉన్నట్లు వివరించింది. ఇంకా దోహా నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను రద్దు చేసినట్లు ఖతార్ ఎయిర్‌లైన్స్ ఓ ప్రకటన విడుదల చేసింది.


### విదేశీయులకు హోం మంత్రిత్వ శాఖ అడ్వైజరీ

మరోవైపు పశ్చిమాసియాలో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని విదేశీయులకు అడ్వైజరీ జారీ చేసింది. భారీగా విమానాలు రద్దు అవుతోన్న నేపథ్యంలో ప్రయాణాలకు అంతరాయం కలిగిన విదేశీయులు సమీపంలోని విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి సహాయం తీసుకోవాలని చెప్పింది. భారత్‌లో తమ వీసాలను పొడిగించుకోవడానికి, క్రమబద్ధీకరించుకోవడానికి అవసరమైన సహాయాన్ని అధికారులు అందిస్తారని పేర్కొంది.

### ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ భీకర దాడులు

సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ భీకర దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలలోని బహ్రెయిన్, కువైట్, ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ విరుచుకుపడుతోంది. దుబాయ్, అబుదాబి, సౌదీ అరేబియా, దోహా, మనామాపై కూడా దాడులు చేస్తోంది. ఈ క్రమంలోనే ఉద్రిక్తతలతో పాటు పలు దేశాలు తమ గగనతాలలు మూసివేయడంతో విమానలు రద్దు అవుతున్నాయి.

# ఇంటికే రాములోరి తలంబ్రాలు



- కల్యాణం రోజున 200 క్వింటాళ్ల పంపిణీ
- పోస్టల్ ద్వారా దేశమంతటా

**టీ మీడియా మార్చి 1, భద్రాచలం:** శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ ఘడియలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముత్యాలతో కలిపిన తలంబ్రాలను అందుకునేందుకు భక్తులంతా ఎదురుచూస్తున్నారు. శ్రీ సీతారాముల పైన పడిన పవిత్రమైన తలంబ్రాలు మనతో ఉంటే సకల శుభాలూ కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నెల 27న మిథిలా మండపంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున అభిజిత్ లగ్నంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ప్రధాన వేడుక జరగనుంది. వివిధ కారణాలతో ఆ రోజున స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భద్రాచలానికి రాలేకపోవచ్చు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి సైతం తలంబ్రాలను పంపే విధానాన్ని గతంలోనే అమలులోనికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో భక్తుల కోరిక మేరకు వారి ఇళ్లకే స్వామివారి కల్యాణ తలంబ్రాలను పంపిణీ చేసేందుకు ఆలయ ఈవో దామోదర్?రావు పర్యవేక్షణలో ఆలయాధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

### ముత్యాల తలంబ్రాల ఉచిత పంపిణీపై దృష్టి

గత సంవత్సరం కంటే ఈసారి అధికంగా తలంబ్రాలు అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నారు. మార్చి 4న పసుపు కొమ్ములు దంచి వసంత వేడుకలు, డోలనోత్సవం నిర్వహిస్తారు. అదేరోజున కల్యాణ తలంబ్రాలను సంప్రదాయబద్ధంగా కలపటాన్ని ప్రారంభిస్తారు. మొదటి రోజు 20 క్వింటాళ్లకు పైనే కలిపే వీలుంటుంది. ఇలా మొత్తంగా 300 క్వింటాళ్ల బియ్యాన్ని కేటాయించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కల్యాణం రోజునే 200 క్వింటాళ్ల తలంబ్రాలను 100 కౌంటర్ల ద్వారా భక్తులకు ఉచితంగా అందిస్తారు. అదనంగా 100 క్వింటాళ్లను విడతల వారీగా అవసరం మేరకు ముత్యాలతో కలిపి లక్షల సంఖ్యలో ప్యాకెట్లను సిద్ధం చేస్తారు. వీటిని భక్తులకు విక్రయిస్తారు. ఆలయం కౌంటర్?తో పాటు దేవస్థానం అధికారిక వెబ్?సైట్? ద్వారా వీటిని పొందవచ్చు. ఈసారి 4 లక్షలకు పైగా ప్యాకెట్లను విక్రయించే అవకాశం ఉంది. ఆలయం కౌంటర్? వద్ద రూ.25 చెల్లించి ఒక ముత్యం గల తలంబ్రాల ప్యాకెట్‌ను పొందవచ్చు.

### ఈ విధంగా బుక్ చేసుకోండి

ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన పోస్టల్ సేవలను ఈసారి దేశమంతటా విస్తరించనున్నట్లు భద్రాచలం పోస్ట్ మాస్టర్ రామ్మోహన్ వెల్లడించారు. శనివారం నుంచి ఈ విధానం అందుబాటులోకి వచ్చిందని, మార్చి 20 వరకు ఇది అమల్లో ఉంటుందని తెలిపారు. రూ.151 చెల్లించి దగ్గరిలోని పోస్టాఫీసులో ఒక ముత్యం గల తలంబ్రాల ప్యాకెట్ కోసం భక్తులు బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. రూ.450 చెల్లించిన భక్తుల పేరిట అంతరాలయంలో అర్చన ఉంటుందని తెలిపారు. పైగా కుంకుమ, ముత్యం, జీడిపప్పు, పటికబెల్లం కలిగిన తలంబ్రాల ప్యాకెట్‌ను భక్తుల ఇంటికి చేర్చుతామని చెప్పారు.

### ఆర్టీసీ కార్గో

ఫిబ్రవరి 23 నుంచి తలంబ్రాల బుకింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రూ.151 చెల్లించి ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో లేదా వెబ్‌సైట్‌లో వివరాలను భక్తులు నమోదు చేయించుకోవాలి. తెలుగు రాష్ట్రాల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. దీనికోసం అధికారిక వెబ్‌సైట్ **www.tgsrtclogistics.gov.in** ను సంప్రదించండి.

# మాదిగ అమరవీరులకు నివాళులు

- మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ
- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరము మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నా ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త, రాజారాం ప్రకాష్ మాదిగ, ప్రజా వాగ్దాయకారుడు, మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, ఎం డి ఖాదర్ పాష, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు,విశ్వం బాబు, ఎస్సీ ఎస్టీ మానిటర్ విజిలెన్స్ సభ్యులు, జె కురుమూర్తి ఎం ఈ ఎఫ్ నాయకులు, కొమ్ము చెన్నయ్య మాదిగ, కేశవులు మాదిగ, గట్టుస్వామి మాదిగ ఎం ఎస్ పి జిల్లా కో కన్వీనర్, సిరీన్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా జర్నల్ సెక్రెటరీ ,గంధం నాగరాజు మాదిగ సామాజిక కార్యకర్త , వంగలి నాగరాజు మాదిగ ,జిటి శ్యామ్ , ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ గద్వాల ఆంజనేయులు , గొర్ల శైలాన్ కుమార్, పెరుమాళ్ళ నాగరాజు మాదిగ,గోపాల్ మాదిగ, నాగన్న మాదిగ, కొమ్ము వెంకటేష్ మాదిగ అడ్వకేట్, రమేష్ ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు , ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## హేమాచలుడిని దర్శించుకున్న మంత్రులు



**టి మీడియా, మార్చి1, ములుగు:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామిని ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ), మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక శాసన సభ సభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అర్చకులు, ఉద్యోగులు పూర్ణకుంభంతో, డోలు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ ( సీతక్క), ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు తదితరుల గోత్ర నామాలతో గర్భాలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించిన అర్చకులు అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సిహెచ్ మహేందర్ జి, ఈ ఓ మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ లోని ఆర్ కృష్ణయ్య కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా వనపర్తి జిల్లాకు చెందిన బీసీ నాయకులు ముకుంద నాయుడుని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియమించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ర్యాగా అరుణ్ కుమార్ ముకుంద నాయుడుకు నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమానికి, వారి అభివృద్ధికి ముకుంద నాయుడు సేవలు దోహదపడతయాన్ని ఆర్ కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అనంతరం ముకుంద నాయుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యత అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ అరుణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు, వారి విద్య, ఉపాధి, సామాజిక భద్రత కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా బీసీ సమస్యల పరిష్కారానికి, విద్య, ఉపాధి, సామాజిక -ఆర్థిక సాధికారతపై దృష్టి పెడుతానన్నారు. ఈ బాధ్యతలు పొందుటకు సహకరించిన రాష్ట్ర నాయకత్వనికి, సహచర బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డి కౌన్సిలర్, సర్పంచ్ లకు సన్మానం



**టీ మీడియా మార్చి 1,పెబ్బేరు :**ఆదివారం ఇటీవల జరిగిన పెబ్బేరు మున్సిపాలిటీ వివిధ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి 8వ వార్డు కౌన్సిలర్ శివప్రసాద్ రెడ్డి ఉమ్మడి పెబ్బేరు మండలానికి చెందిన రంగాపురం గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి యాపర్ల గ్రామ సర్పంచ్ స్వరాజ్యం బాబు రెడ్డి కంబాలపురం గ్రామ సర్పంచ్ విజయ కుమార్ రెడ్డినీ పెబ్బేరు పట్టణ రెడ్డి సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీయొక్క పదవీకాలంలో మీయొక్క వార్డులను గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి ప్రధానంగా తాగునీటి సమస్యను పారిశుద్ధ్య సమస్యను ఇతర అన్ని సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల నుండి గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు గౌని హేమారెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి గౌరవ అధ్యక్షులు చిన్న ఎల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి రంగారెడ్డి లక్ష్మీకాంతరెడ్డి పురుషోత్తం రెడ్డి దిలీప్ రెడ్డి మెగా రెడ్డి రెడ్డి సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## లక్ష్యాలతో ముందుకు సాగాలి

- కౌన్సిలర్ ఏర్పుల రవి యాదవ్









**టీ మీడియా, మార్చి 1, వనపర్తి ప్రతినిధి, :**'వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి పద్మ, జగన్ అధ్యక్షతన వార్షిక మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 25వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థినీలు జీవితంలో గొప్ప లక్ష్యాలను నిర్ధారించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. వసతి గృహంలో లభిస్తున్న సదుపాయాలు, వస్తువులను సక్రమంగా వినియోగించుకుని తమ ప్రతిభతో వసతి గృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే వసతి గృహ సంక్షేమ అధికారిణి తన సొంత ఖర్చులతో అందించిన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను కౌన్సిలర్ చేతుల మీదుగా విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ జి.సి. రాజు, జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ ఫోరం ఉపాధ్యక్షులు ఎస్. సంతోష్ కుమార్, కాలేజీ హాస్టల్ వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్, పెద్దమందడి వసతి గృహ సంక్షేమ అధికారిణి విద్యావతి, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొని విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ట్యూటర్లు, వసతి గృహ సిబ్బంది కమలమ్మ, సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఈ వార్షికోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గృహప్రవేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్



**టీ మీడియా మార్చి 01పెబ్బేరు :**పెబ్బేరు పట్టణంలోని 11వార్డులో నాగభూషణ్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది ఈ వేడుకకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించారు గృహప్రవేశానికి విచ్చేసిన చైర్మన్‌కు గృహ యజమాని కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య చైర్మన్ నూతన దంపతులను కుటుంబ సభ్యులను అభినందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం ప్రతి ఒక్కరికీ మధుర జ్ఞాపకమని ఈ నూతన గృహం ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు చేకూర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

న్యూ లక్ష్మీపురంలో..

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**టీ మీడియా మార్చి 01ముదిగొండ :**





ప్రతి పౌరుడు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవాలని, వివక్ష లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కల్యాణి పిలుపునిచ్చారు. శనివారం న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.ఐ కల్యాణి మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్సీ హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు సమాజంలో ఎదురయ్యే వివక్షలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు తమ హక్కుల పట్ల అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రగతి సాధ్యమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా గోకినేపల్లి ఎస్సీ హాస్టల్ వార్డెన్ గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, పౌర హక్కుల అమలు తీరును పరిశీలించడానికి మరియు ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి నెల చివరిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల న్యూ లక్ష్మీపురంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం, ఉప సర్పంచ్ రమాదేవి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. హక్కుల రక్షణలో గ్రామ పంచాయతీ పాత్ర మరియు బాధ్యతలపై ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

రేషన్ తీసుకోవట్లేదా?

# మీ కార్డు కట్?

- లెక్కలు తీస్తున్న అధికారులు



**టీ మీడియా మార్చి1,హైదరాబాద్ బ్యూరో :** ప్రతి నెలా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఆయా కార్డుల వివరాలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టారు. అసలు ఎందుకిలా జరుగుతుందనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఒకవేళ అనర్హులను గుర్తిస్తే వారి రేషన్? కార్డు రద్దు చేయనున్నారు. ఒకవేళ అర్హులకే సమస్యలుంటే నేరుగా పరిష్కరిస్తారు.రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా గత ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవడం లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ ఆఫీస్? లాగిన్‌కు సిబ్బంది పంపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎంక్వైరీ చేయనున్నారు. కార్డుదారులు స్థానికంగా ఉన్నారా? లేదా ఇతర ప్రాంతానికి వలస వెళ్లారా? ఒకవేళ అనర్హులుగా ఉన్నారా అనేటువంటి వివరాలు సేకరించనున్నట్లు సమాచారం.

### ఎందుకు తీసుకోవడం లేదని ఆరా

ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డును అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల కొత్త కార్డులను మంజూరు చేసింది. పాత రేషన్? కార్డుల్లోనూ పేర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో లక్షల సంఖ్యలో రేషన్? కార్డులను కొత్తగా పొందారు. అయితే వీరిలో చాలామంది సన్న బియ్యం తీసుకునేందుకు రావట్లేదు. దీనికి అసలు కారణాలేమిటో గుర్తించాలని అధికారులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వరుసగా ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోకుంటే, ఎందుకో ఆరా తీయాలని అధికారులకు సూచించింది. అర్హులకు సమస్యలున్నా పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

### విచారణ చేయకుండానే మంజూరు చేశారు

గతంలో పలు దరఖాస్తులపై ఆర్ఐలతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించలేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొన్ని మండలాల్లో ఒక్కో కార్డుకు రూ.2 వేల వరకు అధికారులు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. దీంతో పలువురు అనర్హులు రేషన్ కార్డులను పొందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో విచారణ చేస్తే అనర్హుల లెక్క మొత్తం తేలనుంది. పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం తెచ్చుకోవడం. వాటిని 10 రూపాయలకో, 20 రూపాయలకో అమ్ముకోవడం, ఆ తర్వాత దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుగోలు చేయడం. చాలా మంది లబ్ధిదారులు చేస్తున్న పని సాధారణంగా ఇదే జరుగుతుంది. అయితే, ఈ చర్యలవల్ల జనం ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంలో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని, ఈ విషయం తెలియక వాటిని ఇలా దుకాణాల్లో అమ్ముతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిర్వాసితులకే పంటల ఫలం

- సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులకు ఎమ్మెల్యే హామీ



**టీ మీడియా,మార్చి01, సింగరేణి (కారేపల్లి):** సీతారామ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోతున్న రైతులు తాము వేసుకున్న పంట ఫలసాయం వారికే చెందేలా అధికారులుతో మాట్లాడతానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నిర్వాసిత రైతులకు హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం పరిహారం అందించింది. పరిహారంలో రెండు పంటలకు సంబంధించి ఫలసాయం సైతం ఇచ్చామంటూ అధికారులు నిర్వాసిత రైతుల సూబాబుల్, జమాయిల్ తోటలను నరకనీయకుండా అధికారులే టెండర్లు లేకుండా ఫలసాయంను తరలిస్తున్నారు. దీనిపై నిర్వాసిత రైతులు చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత బావుసింగ్ ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను కలిసి ఫలసాయం రైతులకు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టుకు సేకరించిన భూమిలో వేసిన పంటకు పరిహారం కింద ఇచ్చిన రూ. 1.38లక్షలు ఇస్తుందని ఇది పెట్టుబడికి మాత్రమే సరిపోతుందన్నారు. సుబాబులు పంట దీర్ఘకాలిక పంట అది కోత వచ్చిందని దాని విలువ ప్రస్తుత మార్కెట్‌లో ఒక ఎకరానికి రూ.2లక్షలు వరకు ఆదాయం వస్తుందని ఎమ్మెల్యేకు నిర్వాసిత రైతులు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై అధికారులతో పూర్తి వివరాలు సేకరించి కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నిర్వాసిత రైతులు బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి, గుజ్జర్లపూడి సైదులు, పాటి రాంబాబు, పాటి రామయ్య, గుజ్జర్లపూడి జాను, పాటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## వెలుగుమట్ల పేదల ఇండ్ల కూల్చివేతకు నిరసన

- అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మదహనం



**టీ మీడియా,మార్చి01, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం వెలుగుమట్లలో పేదల ఇండ్లను కూల్చివేతను నిరసిస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లిలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. రెక్కాడితేకాని డొక్కాడని పేదల కష్టార్జితాన్ని నెలమట్టం చేయటంపై అఖిల పక్షనేతలు ఖండించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వై.ప్రకాశ్, మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్యాచందునాయక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నిరంకుశ జూలుం ప్రదర్శిస్తుందన్నారు.పేదలు లక్షలు అప్పు చేసి ఇండ్లుకట్టుకున్నారని, నిర్మాణ సమయంలో అభ్యంతరం చెప్పని ప్రభుత్వం ఇండ్లు కట్టి నివాసం ఉంటుండగాఎవరికి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామునా పోలీసు బలగాలతో వచ్చి పేదల కలసొదవాలను కూల్చి పుట్టేడు దుఖాన్ని నింపారన్నారు. పేదలకు అండగా వెళ్ళిన అఖిల పక్ష నేతలపై కేసులు పెట్టి భయభ్రంతులకు గురిచేయటం ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిదర్శనని విమర్శించారు. పేదల ఇండ్ల కూలివేతకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు బాధ్యత వహించాలన్నారు. వెలుగుమట్ల బాధితులను డబల్ బెడ్ రూమ్‌లు కట్టించి ఇవ్వాలని నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, బీ.వీరు, రాయుడు, మంగయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కారుపై..

## బిఆర్ఎస్ ధ్వజం!



**టీ మీడియా మార్చి 1, టేక్మాల్ ప్రతినిధి:**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని, వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ టేక్మాల్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డీ వ్యాపారుల చెంతకు రైతులుసాగు సమయానికి పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరప్ప ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన ఆత్మీయ భరోసా నిధులను కూడా విడుదల చేయాలి.రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



## గురువులకు ఘన సన్మానం

- పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**టీ మీడియా ,మార్చి 1,తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొక్కిరేణి వివిధ గ్రామాలకు చెందిన ఎస్ ఎస్ సి 1981.. 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకుఘనసన్మానంనిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు బేబీ చంద్ర మెట్టు అనసూర్య లను పూలమాలలు శాలువలతోసత్కరించిఘనంగా సన్మానించారు ఈ సమ్మేళనం కొక్కిరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ ( శ్రీను) కొక్కిరేణి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల సీతారాం రెడ్డి పూర్వ విద్యార్థులు చింతలపూడి శ్రీనివాసరావు ఎలకొండ బుచ్చిబాబు ఊడుగు సుధాకర్ రావు నల్లమల్ల వరప్రసాద్ పోటు జోగారావు ఊ డుగు రాధా కిషోర్ ఊ డుగు వెంకటేశ్వర్లు తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు



## బిఅరెస్ లో భారీ చేరికలు

**టీ మీడియా, మార్చి 1, చిన్నంబావి:**చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీకి చెందిన కొప్పునూర్ గ్రామ నాయకులు 20 మంది, అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు.ఈ కార్యక్రమం కోల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు అభిలాష్ రావు, ల సమక్షంలో భారీగా పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాట్లాడుతూ, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అభిలాష్ రావు, మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గల్ఫ్ దేశాలపై... ఇరాన్ బాంబుల దాడి



## తెలంగాణలోని బంధువుల్లో అలజడి

**టి మీడియా, మార్చి 1, హైదరాబాద్ బ్యూరో:** ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయెల్ దేశాల సంయుక్త సైనిక ఆపరేషన్‌తో పశ్చిమాసియా ఒక రకంగా చెప్పాలంటే అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని ఇండియన్ ఎంబసీ కార్యాలయాలు అప్రమత్తమయ్యాయి. అమెరికా బేస్ క్యాంపులే లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగుతుండటంతో యూఏఈ, జోర్డాన్, బహ్రెయిన్, దుబాయ్, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, అబుదాబి, ఇజ్రాయెల్ ఆయా దేశాల్లో ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, స్థానిక అధికారులు ఇచ్చిన సూచనలు కచ్చితంగా పాటించాలని గల్ఫ్ ప్రాంతంలోని పలు భారత ఎంబసీలు అప్రమత్తం చేశాయి. అక్కడున్న వలస కార్మికుల మొబైల్? ఫోన్లకు వాట్సప్ నెంబర్లు పంపించి, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాలని సూచిస్తున్నారు. దీంతో ఇక్కడున్న వారి కుటుంబసభ్యులు, బంధువుల్లో తీవ్ర ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి.

### భవనాల కింద బంకర్లలోకి వెళ్తున్నాం

'రాత్రింబవళ్లు సైరన్‌ల శబ్దం మోగుతోంది. ఎప్పుడు ఏ వైపు నుంచి మిసైళ్ల వర్షం కురుస్తుందో తెలియడం లేదు. క్షిపణులు దాడులు చేసే పది నిమిషాల ముందు మా మొబైల్? ఫోన్లకు ఎమర్జెన్సీ అలెర్ట్ సందేశం వస్తుంది. సైరన్ మోగిన వెంటనే హుటాహుటిన పరుగెత్తి, భవనాల కింద ఉన్న బంకర్లలో తలదాచుకుంటున్నాం. యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని స్వదేశానికి తిరిగి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఇక్కడే ఉండిపోవాల్సి వస్తుందని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. చాలా భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నా. ప్రస్తుతానికైతే మేమంతా క్షేమంగా ఉన్నాం' అంటూ ఇజ్రాయెల్‌లో ఉన్న అనిల్ శనివారం సాయంత్రం ఈటీవీ భారత్?తో తెలిపారు.

### బాధిత కుటుంబాల్లో ఆందోళన

ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉత్తర తెలంగాణకు చెందిన లక్షల మంది గల్ఫ్ దేశాల్లో వివిధ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొందరు భవన నిర్మాణ కార్మికులుగా, మరికొందరు తోట పనులు, ఇంకొందరు కారు డ్రైవర్లుగా ఇలా వివిధ రంగాల్లో పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో అక్కడ ఉపాధి పొందుతున్న వారి బాధిత కుటుంబసభ్యుల్లో తీవ్ర ఆందోళన నెలకొని ఉంది. తమ వారు ఎలా ఉన్నారో అంటూ పదే పదే వారికి వాట్సప్ కాల్ చేస్తూ యోగక్షేమాలు అడిగి అక్కడి పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అందరూ క్షేమంగా ఉన్నామని చెబుతుండటంతో వారు ఊపిరి తీసుకుంటున్నారు.

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇజ్రాయెల్‌తో పాటు మిడిల్ ఈస్ట్‌లోని అమెరికా స్థావరాలపై ఎడతెరిపి లేకుండా దాడి చేస్తున్న ఇరాన్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఇంతకు ముందెన్నడూ చూడని బలంతో ప్రతిదాడులు చేస్తామని డొనాల్డ్? ట్రంప్ స్పష్టం చేశారు. చాలా తీవ్రంగా, ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా దాడులు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించిందని ట్రంప్ గుర్తుచేశారు. వారు అలా చేయకపోవడమే మంచిదని, ఒకవేళ చేస్తే తాము కూడా ఇంతకు ముందు చూడని శక్తితో విరుచుకుపడతామని ట్రంప్ చెప్పారు.

### దుబాయ్ ఎయిర్‌పోర్ట్ మూసివేత

యూఏఈలో అతిపెద్ద, ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే వాటిలో ఒకటైన దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఇరాన్ మిస్సైల్ దాడిలో ఇక్కడ నలుగురు గాయపడ్డారు. కువైట్ ఇంటర్నేషనల్‌తో సహా ఈ ప్రాంతంలోని ఇతర వాణిజ్య విమానాశ్రయాలపై కూడా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. యూరప్, ఆఫ్రికా, పశ్చిమ దేశాలను ఆసియాకు అనుసంధానించే కీలక విమానాశ్రయాలు ప్రత్యక్ష దాడులకు గురయ్యాయి. ఇజ్రాయెల్, ఖతార్, సిరియా, ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్ తమ వైమానిక ప్రాంతాన్ని మూసివేయడంతో లక్షల మంది అక్కడే చిక్కుకుపోయారు.

---

## రెడ్డి ప్రజాప్రతినిధులకు రెడ్డిల సన్మానమా ఇదెక్కడి చోద్యం

- మిగతా కులాలు వారు ప్రజా ప్రతినిధులు కారా
- సన్మానంతో ఒకింత అసహనం వ్యక్తం చేసిన మిగతా కులాలు

**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :** రెడ్డి ప్రజాప్రతినిధులకు రెడ్డిల సన్మానమా ఇదెక్కడి చోద్యం మిగతా కులాలు వారు ప్రజా ప్రతినిధులు కారా ప్రజాస్వామ్యంలో విభజించు సన్మానించు అనే విధంగా అగ్రకుల సంఘాల నాయకులు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతినిధులుగా ఎన్నికైన రెడ్డి కులాలను మాత్రమే సన్మానించి మిగతా కులాలను వారిని సన్మానించకపోవడం మిగతా కులాల వారిని అవమానించే విధంగా ప్రవర్తించడం బాధాకరం. రెడ్డి కులాల సన్మానంతో ఒకింత అసహనం వ్యక్తం చేసిన మిగతా కులాలు ప్రజా ప్రతినిధులు. ఇటీవల జరిగిన పెబ్బేరు మున్సిపాలిటీ వివిధ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్, సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ శివప్రసాద్ రెడ్డి, ఉమ్మడి పెబ్బేరు మండలానికి చెందిన రంగాపురం గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి, యాపర్ల గ్రామ సర్పంచ్ స్వరాజ్యం బాబు రెడ్డి, కంబాలపురం గ్రామ సర్పంచ్ విజయ కుమార్ రెడ్డినీ పెబ్బేరు పట్టణ రెడ్డి సేవా సమితి సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మిగతా కులాల ప్రజాప్రతినిధులను సన్మానించకపోవడంతో ఒకింత బాధ కలిగిన ప్రజా ప్రతినిధులు మా సంఘాలు కూడా అర్థికంగా, రాజకీయ ఉండి ఉంటే మా సంఘాలు కూడా మాకు సన్మానాలు చేసేవి కదా అని ఒకింత బాధ వారి మనసులో కలిగింది.



## కారేపల్లిలో ఎంఆర్‌పీఎస్ అమరుల దినోత్సవం

**టీ మీడియా,మార్చి01, సింగరేణి (కారేపల్లి):** ఎంఆర్‌పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఆదివారం కారేపల్లిలో నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ నేతలు ఆదెర్ల రామారావు, ఆదెర్ల అంజయ్య అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమరుల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు కాపా ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ అమరుల ఉద్యమఫలితమై ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. అమరుల త్యాగాలు వృధాకానీయమన్నారు. మాదిగల అభివృద్ధికి అమరులు చేసిన కృషి శ్లాఘనీయమని, వారు చిరస్మరనీయులని కొనియాడారు. ఈసందర్భంగా కళాకారుడు ఆదెర్ల శంకర్‌రావు పాడిన పాట ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేందర్ మాదిగ, గజ్జల శ్రీనివాసరావు, ఆదేర్ల ఉపేందర్, కేసగాని బాలకృష్ణ, చింతల శ్రీను, చీకుర్తి అంజయ్య, ఇల్లందుల సాంబ, ఆదేర్ల వీరస్వామి, ఆదేర్ల అరుణ, చీకుర్తి గురమ్మ, మాట్ల ఉమా, గౌరీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జనసేన పార్టీ సాధక్ జిల్లా అధ్యక్షుడు యం.సురేష్ యాదవ్**



**టీ మీడియా, మార్చి 1, వనపర్తి బ్యూరో :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు యం.సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం, పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ప్రారంభించారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్ సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని తీసుకున్నారు. జనసేన భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా పిలుస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు అని తెలిపారు. అలాగే, జనసేన పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసేవారిని "సాధక్"గా జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధా సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలుస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. 150 మందితో పార్టీని ప్రారంభించామని చెప్పారు. 2021లో మొదటి విడత క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90 వేల మంది సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరిందని తెలిపారు. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి నుంచి కూలి పనులు చేసుకునే వారు, చదువుకున్న వారు ఎంతో మంది ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని తెలిపారు.

### జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు

పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ కమిటీల్లో భాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి ఉండాలి. 35లక్షల ప్రమాద భీమా ద్వారా మీ కుటుంబానికి భరోసా ఉంటుంది. పాక్షిక వైకల్యం పొందింతే 2 లక్షలు ఆర్థిక సహాయం. ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చేరితే 50,000/- వరకు సాయం ఉంటుంది. సభ్యత్వం కొరకు కావలసినవి : పర్మినెంట్ ఫోన్ నెం. ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నామిని ఆధార్, నగదు 400 లతో ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సభ్యత్వం చేసుకోవాలి.

## వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండ

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి 15 నాటికి ఇంటి స్థలం ఇళ్లు



**టి మీడియా, మార్చి1,ఖమ్మం:** వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు. వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్- అమెరికా దాడుల్లో ఖమేనీ మృతి

చేసుకున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన ఫొటోలను ట్రంప్, నెతన్యాహు చూశారని వెల్లడించింది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్జాదే, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ మహ్మద్ పక్పూర్ కూడా మరణించినట్లు సమాచారం.

### 'ఖమేనీ మృతికి సమాధానం చెబుతాం'

ఖమేనీని అమరవీరుడిగా ఇరాన్ ప్రభుత్వం అభివర్ణించింది. ఇరాన్ గొప్పనాయకుడు, పండితుడిని కోల్పోయినట్లు పేర్కొంది. ఖమేనీ హత్య, నిరంకుశులపై గొప్ప తిరుగుబాటుకు లాంచ్ ప్యాడ్ అవుతుందని ఇరాన్ జాతీయ భద్రతా మండలి పేర్కొంది. ఈ పెద్ద నేరానికి సమాధానం చెప్పకుండా వదలబోమని ఇరాన్ క్యాబినెట్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. మధ్యప్రాచ్యంలో ఇరాన్‌ను ప్రాంతీయ శక్తిగా మార్చడానికి ఖమేనీ ప్రయత్నించారు. 1989లో ఆయతుల్లా రుహోల్లా ఖమేనీ మరణం తర్వాత పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఖమేనీ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను నాటకీయంగా మార్చేశారు. షియా ముస్లిం మతాధికారుల పాలనను పరిపుష్టం చేశారు. పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్‌ను తన పాలనకు ఆధారమైన అతి ముఖ్యమైన సంస్థగా నిర్మించారు.

### కొనసాగుతున్న భీకర యుద్ధం

ఆపరేషన్ తొలిరోజే ఖమేనీ మృతిచెందినప్పటికీ పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతోంది. గల్ఫ్ అంతటా యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఇరాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ భారీ దాడులకు దిగాయి. ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. గతానికి భిన్నంగా ఈసారి పగటి వెలుగులోనే అమెరికా దాడులకు దిగింది. శనివారం ఇజ్రాయెల్?, అమెరికాలు సంయుక్తంగా ఇరాన్?పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయమే లక్ష్యంగా దాడులు చేశాయి. అయితే ఆ సమయంలో ఖమేనీ అక్కడ లేరని అధికారిక వర్గాలు తెలిపాయి. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్?పై పోరాటాన్ని ప్రారంభించామని పేర్కొనగా, పెంటగాన్ దీనికి 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అని పేరు పెట్టింది. మరోవైపు ఇరాన్ నుంచి ఎదురవుతున్న అస్తిత్వ ముప్పును ఎదుర్కోవడమే లక్ష్యంగా తాము దాడులకు దిగామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు.

### 40 మంది విద్యార్థులు మృతి

మరోవైపు ఇజ్రాయెల్-అమెరికా చేసిన దాడుల్లో దక్షిణ ఇరాన్?లోని బాలికల పాఠశాలలో 86 మంది విద్యార్థులు మరణించారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్?ఎన్?ఏ వెల్లడించింది. హోర్మోజ్?గాన్ ప్రావిన్స్?లోని మినాబ్? నగరంలో ఈ దాడి జరిగిందని ఐఆర్?ఎన్?ఏ పేర్కంది. వాస్తవానికి ఈ సిటీలో ఇరాన్? పారామిలిటరీ లివల్యూషనరీ గార్డ్?కు చెందిన ఒక స్థావరం ఉంది. టెహ్రాన్‌లోని నిఘా కార్యాలయం సమీపంలో మూడు పేలుళ్లు సంభవించాయి. 200 యుద్ధ విమానాలతో ఇరాన్‌లోని 500 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

### ఇరాన్ ప్రతీకార దాడులు

అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేసిన కొద్ది గంటల తర్వాత ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. తొలి దశలో భాగంగా ఇజ్రాయెల్‌పై 200కుపైగా డ్రోన్లు, క్షిపణులు దూసుకెళ్లాయి. అందులో 35 ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించాయి. ఈ దాడుల్లో 94 మందికి.. గాయాలయ్యాయి. తర్వాత బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈ సహా ఏడు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై టెహ్రాన్ దాడుల చేసింది. దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్, యూఏఈ, ఇరాక్‌తో పాటు పలు దేశాలు తమ గగనతలాలను మూసివేశాయి. ఖతార్, యూఏఈ, ఇజ్రాయెల్‌లలోని అమెరికా ఎంబసీల్లో సిబ్బందిని షెల్టర్లకు వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

## శర వేగంగా అభివృద్ధి పనులు



**టీ మీడియా, మార్చి 1, కొల్లాపూర్ :** మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నిక అయిన 11 వ వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ గారు గత వారం 11 వ వార్డు లోని కొన్ని కాలనీల్లో రోడ్ లు, భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేయగా నేడు జేసీబీ సహాయం తో రోడ్ వేసే కంటే ముందే భూమి లోపల డ్రైనేజి పైపు ల అమరిక పూడికతీత పనుల ప్రారంభం అయినాయి. వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్ కాలనీ వాసులు కృతజ్ఞత తెలిపారు.

## మున్సిపాలిటీ పాలకవర్గానికి సన్మానం



**టీ మీడియా,మార్చ్ 1 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ లోనూతనంగా ఏర్పడిన ఆత్మకూరు మున్సిపాలిటీ పాలకవర్గానికి చైర్మన్ వైస్ చైర్మన్ ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు కౌన్సిలర్లకిఆత్మకూరు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ తరఫున సన్మానం చేశారు. పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఇంకా నిధులు చాలా అవసరమని, మరి ఒకసారి అందరూ పెద్ద మనసుతో నిధులు సమీకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 9 వ వార్డు కౌన్సిలర్ సద్దల తులసి వెంకట్రాములు 36000/- ఆలయ నిర్మాణ కమిటీ కి అందజేశారు. తదనంతరం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెలలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు డా. మొగిలి శ్రీధర్ గౌడ్ తెలిపారు. అమ్మవారి ప్రతిష్ట కొరకు ప్రతిఒక్కరు సహకరించి అమ్మవారి సేవలో పాల్గొన వలసినదిగా ఆయన కోరారు. ఎంతో మహిమ గల ఈ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తమకు తోచినంత సహాయం చెయ్యాలని ఆయన కోరారు. అనంతరం ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్, కౌన్సిల్లర్ లు డా. శ్రీధర్ గౌడ్ ని సన్మానించారు.. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ దామోదర్, నాగేష్, ఆత్మకూరు నూతన మున్సిపల్ ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ కౌన్సిలరులు ఆత్మకూరు బిజెపి నాయకులు అశ్విన్ కుమార్ సురేష్ ఆనంద్, పుర ప్రముఖులు, తదితర పార్టీల నాయకులు, ప్రస్తుత మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ యం.డి. రహమతుల్లా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ మరియు మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం నిలబెట్టిన 108 సిబ్బంది



**టీ మీడియా మార్చి 1 ,తిరుమలాయపాలెం:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఇంటి యజమానురాలు ( గృహ నిర్మాణం )పనిలో నిమగ్నమై ఎండలో పనిచేస్తూ బీపీ పూర్తిగా తగ్గిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహిళ పప్పుల ప్రమీల 55 సంవత్సరములు. ఆందోళనలో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఖమ్మం అర్బన్ 108 సిబ్బంది ఈ ఎం టి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జటోతు. విజయలక్ష్మి, పైలట్ ఆనందరావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమీలను పరీక్షించిన 108 సిబ్బంది అక్కడికక్కడే వైద్య పరీక్షలు చేసి సెలైన్ బాటిల్స్ ద్వారా, ఇంజక్షన్స్ ద్వారా, ఆక్సిజన్ అందిస్తూ, సాధారణ స్థితికి తీసుకువచ్చారు. 108 అంబులెన్స్ లోనే ధైర్యం చెబుతూ జిల్లా వైద్య కేంద్రానికి తరలించారు సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని. పిండిప్రోలు గ్రామస్తులు, ప్రమీల కుటుంబ సభ్యులు, ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి.దుర్గాప్రసాద్ గారు, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్. నజీరుద్దీన్ అభినందించారు.



### శ్రీనిధి--మండల సమైక్య, (సిఐఎఫ్)

# నిధుల మంజూరుపై అనుమానాలు

- తీగ లాగితే డొంక కదులుతుంది
- నామమాత్రంగా నెలవారి గ్రూప్ మీటింగులు
- 8 గ్రామాల్లో కోట్ల లావాదేవీలపై ఆరోపణలు...
- అధికారుల మౌనం?



**టీ మీడియా,మార్చి01, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని మోట్లగూడెం, పేరుపెల్లి, మాదారం, కారేపల్లి, విశ్వనాధపల్లి, రేలకయలపల్లి, చీమలపాడు, పాటిమీదగుంపు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలకు మంజూరైన శ్రీనిధి నిధులతో పాటు మండల సమైక్య నిధులు (సిఐఎఫ్) మంజూరులోనూ అవకతవకలు జరిగి ఉండవచ్చన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల మేర లావాదేవీల్లో పారదర్శకత లోపించిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.సంఘాల ఎంపిక, లబ్ధిదారుల నిర్ణయం, నిధుల విడుదల విధానం వంటి అంశాల్లో నిబంధనలు పూర్తిగా పాటించలేదని కొన్ని వర్గాలు పేర్కొంటున్నాయి. సమైక్య , సిఐఎఫ్ నిధుల మంజూరిలో గ్రామంలో తప్పని వసూళ్లు,కొన్ని సంఘాలకు సంబంధించిన ఖాతాల వివరాలు సభ్యులకు అందుబాటులో లేవని, సమావేశాల నమోదుపై స్పష్టత లేదని ఆరోపణలు ఉన్నాయి. శ్రీనిధి నిధులతో పాటు సిఐఎఫ్ మంజూరుల విషయంలోనూ సరైన ప్రమాణాలు అనుసరించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ అంశంపై వరుసగా ఆరోపణలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఫిర్యాదులు అందాయా? ప్రాథమిక విచారణ చేపట్టారా? ఆడిట్‌కు ఆదేశాలున్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానాలు వెల్లడి కావడం లేదు. ఈ వార్తలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో కిందిస్థాయి సిబ్బంది గ్రామాల్లో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

ప్రజల నిధుల విషయంలో పూర్తి పారదర్శకత అవసరమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. శ్రీనిధి, సిఐఎఫ్ మంజూరులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు బహిర్గతం చేయాలని, అవసరమైతే ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజావాణికి సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**టి మీడియా, మార్చి1,భద్రాద్రి కొత్తగూడెం:**మార్చి 02వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.


## ముఖ్య సమాచారం

**టి మీడియా (తెలుగు డిజిటల్..ఛాలెంజ్)**

**టి మీడియా (తెలుగు డిజిటల్ ) అనుమతులు కుటుంబ సభ్యులు(రిపోర్టర్స్ తోసహా) వివరాలు /హోదా /ఫోన్ నంబర్ తో సహా. ఈ పేపర్ క్రింద ప్రతీ రోజు పేపర్ తో పాటు కన పడే విదంగా.ఆన్లైన్ లోపెట్టటం ప్రారంభం అయింది.**

### ఈ పని ఎ మీడియా

**సంస్థ /ఇతర కార్పొరేట్ సంస్థ లు వారు చెయ్యరు./చెయ్యలేదు.**

**టి మీడియా గురించి చులకన మాట్లాడే వారికీ ఇదే మా ఛాలెంజ్..మీ మీడియా ఏంటీ..? మీ రు ఏంటి అనే ప్రతీ ఒక్కరిని..టి మీడియా ఈ పేపర్ గూగుల్ లో ఓపెన్ చెసి చూసు కొండి .**

**-యూట్యూబ్ /ఇనిస్ట /వెబ్ సైట్ లో కూడా పై వివరాలు పెట్టటం జరుగుతుంది.**

www.tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం..
దశాబ్ది ఉత్సవాలు - 2025
టీ మీడియా డిజిటల్
T MEDIA
10 ANNIVERSARY Celebration


### జర్నలిస్టు నిధికి

# ప్రతి నెలా రూ.లక్ష

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**టీ మీడియా, వనపర్తి మార్చి 1, వనపర్తి బ్యూరో :** స్వార్థ రాజకీయాలకు చరమగీతం పలకాలని మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ సాక్షి గా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు.రాజకీయాల్లో ప్రతి నాయకుడు సేవా తత్పరత కలిగి ఉండాలన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మహబూబ్ నగర్ మున్సిపల్ మేయర్, డిప్యూటీ మేయర్ల సన్మానం కార్యక్రమం తో పాటు సీనియర్ జర్నలిస్టుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ కాలం నుంచి జర్నలిస్టుల స్థితిగతులు తెలుసునని ఏదో కొంతమంది జర్నలిస్ట్ లు హుందాంగా బతుకు తున్నారని. మిగతా వాళ్ళంతా కూడా బీదవారే ఉన్నారన్నారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ విషయం పై దాదాపు వందసార్లు జిల్లా కలెక్టర్ తో ఆర్డిఓ తో మాట్లాడనని... ఈ విషయం డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి కి అప్పజెప్పమని, ఆయన మీ అందరి సమస్యలు త్వరలోనే తేలుస్తారని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు చాలా ఇబ్బందికరమైన ఉంటాయన్నారు. దీని కోసమే తన వేతనం నుంచి ప్రతినెలా లక్ష రూపాయలు జర్నలిస్టు నిధి కి కేటాయిస్తానని.. సీనియర్లందరూ కలిసి కమిటీ వేసుకొని నిధి అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు ఉన్న ఆస్తుల అమ్ముకొని రాజకీయంలో పెట్టామన్నారు. రాజకీయ నాయకులు ఎప్పుడైనా సేవాభావంతో పనిచేసి ప్రజల ప్రేమానురాగాలు గెలవాలన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై సమాచార శాఖామంత్రి ని కల్పిస్తానని, కమిటీగా ఐదు మంది రావాలని సూచించారు. వీలైతే ముఖ్యమంత్రిని కూడా కల్పించే ప్రయత్నం చేస్తానన్నారు.అచనిపోయిన జర్నలిస్టు దాసరి నరసింహ , లలితమ్మ కూతురు కు ఉద్యోగపరంగా కచ్చితంగా సాయం అందిస్తామన్నారు. కార్పొరేషన్ లో పూర్తి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎక్కడ అవకాశం ఉన్న స్థానం కల్పిస్తామన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రకటించిన ప్రకారం తన మొదటి జీతాన్ని జర్నలిస్టు నిధికి ఇస్తానని ప్రకటించారు.అనంతరం డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలపై ఆర్డిఓ నుంచి అడిషనల్ కలెక్టర్ , జిల్లా కలెక్టర్ వరకు పలు పర్యాయాలు కలిశామని తొందర లోనే జర్నలిస్టుల ఇండ్ల కేటాయింపు జరుగుతుందని హామీ ఇచ్చారు. సొంత ఆస్తులు అమ్ముకొని డబ్బులు తెచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తున్నామన్నారు. ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రోడెక్కాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జర్నలిస్టు దాసరి నరసింహులు విధి నిర్వహణలో ఇంటికి వెళుతూ యాక్సిడెంట్లో చనిపోయారని, ఆరు నెలలు తిరగకముందే ఆయన భార్య మూడు రోజుల క్రితం చనిపోయారని, వాళ్ల పిల్లలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం గానీ, పర్మినెంట్ ఉద్యోగం కానీ ఇచ్చి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. రిటైర్మెంట్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. జీతం నుంచి రూ.లక్ష విద్యా నిధికి, ఈనెల నుంచి జర్నలిస్టుకి నిధికి నిధులు ప్రకటించడం ఒక చరిత్ర అన్నారు. యెన్నం శ లాంటి ఎమ్మెల్యేను రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఆదర్శంగా తీసుకోవా లన్నారు.. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమా కాంత్ రెడ్డి ,ఫౌండర్లు మంగళగిరి యాదగిరి , బండి విజయ్ కుమార్, నరసింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, సీనియర్ సిటిజన్ ఫోరం మెంబర్ ఉమామహేశ్వరరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు మొయిజు, పసుపుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి రఫీ, ఉపాధ్యక్షులు హరిప్రసాద్, ఖాజా , సుకుమార్ , ఆశన్న , మైత్రి యాదయ్య , మెట్టుకాడి ప్రభాకర్. కార్యవర్గ సభ్యులు , రఘు రవి, ఖాజా, చందు, శ్రీనివాస్, కృష్ణ నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### భూధాన భూములలోనే

# పక్కా ఇళ్ళు

- కూల్చివేత కి ముగ్గురు మంత్రులే బాధ్య
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుపోతినేని




**టి మీడియా, మార్చి1, ఖమ్మం :** నగరంలో ప్రభుత్వం కూల్చి వేసిన ఇండ్లు ఉన్నభూధాన భూములు విషయంలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇళ్ల కూల్చివేత కి జిల్లా కి చెందిన ముగ్గురు మంత్రులే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడుతూ మంత్రి తుమ్మల చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని విమర్శించారు. భూధాన భూములు విలువైనవని పేర్కొనడం సరైనది కాదని అన్నారు. భూధాన భూములు దానం చేసిన వారు పేదల కోసమే దానం ఇచ్చారని గుర్తు చేశారు. 1965, భూదాన యజ్ఞ బోర్డు చట్టం కూడా ఈ భూములు పేదలకే ఇవ్వాలని చెపుతున్నదని ఆయన అన్నారు. అవి విలువ ఎక్కువున్నా, తక్కువున్నా పేదలకే చెందుతాయని ఆయన తెలిపారు.చట్టాన్ని పక్కన పెట్టి "విలువైన భూములు" అనే పేరుతో పేదలను అక్కడి నుంచి వెళ్లగొట్టడం చట్ట ఉల్లంఘనతో సమానమని స్పష్టం చేశారు. 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న భూముల్లో పేదలకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూధాన భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను చీలదీసి, బెదిరించి నష్టం కలిగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారికి షెల్టర్ గా ప్రస్తుతం కేటాయించిన అంబేద్కర్ భవన్, టిటిడిసి భవనాలకు వాడుకొనే నీళ్ళు కూడా బంద్ చేశారు. అక్కడ వృద్ధులు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు నరకం అనుభవిస్తున్నారని అన్నారు. గుట్టలలో ఇళ్లు వేసుకుని నివసిస్తున్న వారు అంతా పేదలేనని, వారికి న్యాయం చేయాలని కోరారు. వారిని స్వంత గ్రామాలకు పంపాలని మండల రెవిన్యూ అధికారులతో వత్తిడి చేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ విషయంపై నైతిక బాధ్యత వహించాలని అన్నారు.భూధాన యజ్ఞం భూములను రెవెన్యూ శాఖ ఎలా స్వాధీనం చేసుకుంటుందని ప్రశ్నించారు. 147, 148, 149 సర్వే నెంబర్ల లోని ఈ భూధాన భూముల్లో ఈ పేదలకు నాటి చైర్మన్ రాజేందర్ రెడ్డి స్వయంగా పట్టాలు ఇచ్చానని చెప్పారని గుర్తుచేశారు.ఇళ్లు నిర్మించి ఇవ్వకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## డిజిటల్ మీడియా మిత్రులకు ఆహ్వానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన
డిజిటల్ మీడియా ఇతిక్స్ కోడ్ 2021
అమలు కోసం, మన ఆత్మ గౌరవం కోసం,
జర్నలిస్టులుగా గుర్తింపు కోసం,
ఖమ్మం గడ్డ నుండి ఉద్యమానికి కార్యాచరణ చేద్దాం

సమిష్టిగా చర్చించి
కార్యక్రమం రూపొందిద్దాం

ఇట్లు
టీ-మీడియా కుటుంబం
తెలుగు డిజిటల్
సెల్ : 8919710365

సామాజికం.. ప్రజల పక్షం..
దశాబ్ది ఉత్సవాలు - 2025
టీ మీడియా డిజిటల్
T MEDIA





### సమాజ చైతన్యానికి

# సాహిత్యం దోహదం

-- సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు

**టి మీడియా, మార్చి1, ఖమ్మం :**సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏ అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినంస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ పుల్లయ్య తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా.. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు కు మెమొంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, రేళ్ళ శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




### ఇబ్బందులు తెస్తున్న

# పాలకుల విధానాలు

- ఏఐటియుసి సమావేశంలో శింగు

**టి మీడియా, మార్చి1,ఖమ్మం :** పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించి పాలకులు కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని -ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తెలిపారు. కార్మిక చట్టాల రద్దు, లేబర్ కోడ్స్ కారణంగా శ్రమ దోపిడీ పెరగడంతో పాటు పని భద్రత కరువైందన్నారు. ఏఐటియుసి జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ -అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో శింగు నర్సింహారావు మాట్లాడుతూ లేబర్ కోడ్ల కారణంగా -సమ్మె హక్కును, సంఘాన్ని స్థాపించే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికులకు అన్యాయం జరిగితే కనీసం -న్యాయస్థానానికి వెళ్లే అవకాశం లేకుండా లేబర్ కోడ్లను రూపొందించారని ఆయన తెలిపారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు సిద్దమయ్యారన్నారు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పిట్టల మల్లయ్య, జాకీరుద్దీన్, పేరబోయిన మోహన్రావు, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దూదిపాళ్ల సరోజినమ్మ అనారోగ్యంతో మృతి

- భౌతిక కాయంపై జెండాను కప్పి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**టి మీడియా,మార్చి 1,వైరా :**మండలం లింగన్నపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యురాలు కామ్రేడ్ దూదిపాళ్ల సరోజినమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన దూదిపాళ్ల సరోజనమ్మ బౌ తికాయంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, మరియు మాజీ ఎంపీటీసీ షేక్ జానిమియా సరోజినమ్మ భౌతికాయంపై సిపిఎం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దూదిపాళ్ల సరోజినమ్మ భర్త దివంగత దూదిపాళ్ళ వెంకటేశ్వరరావు జీవితాంతం వరకు పార్టీ సభ్యునిగా కొనసాగారు. పార్టీలో క్రమశిక్షణ గల నాయకునిగా పనిచేశారు. భర్త మరణాంతరం కూడా దూదిపాళ్ల సరోజనమ్మ పార్టీలో సభ్యురాలుగా ఉన్నారు.

ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సరోజనమ్మ ఆమె భర్త వెంకటేశ్వరరావు సిపిఎం పార్టీలో క్రియాశీలంగా పని చేశారని వారిద్దరూ అనారోగ్యంతో మృతి చెందడం కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆమెకు నివాళులర్పించిన వారిలో సిపిఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, సిపిఎం సీనియర్ నాయకులు దూదిపాళ్ల నరసింహారావు, షేక్ ఉద్దాండ్ సాహెబ్ , దూదిపాళ్ళ రాజా, తోటకూర విజయలక్ష్మి, తోటకూర గోపాలరావు, దూదిపాల ప్రసాద్ తదితరులు ఉన్నారు